ఆయుష్మాన్ భవ్ పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సచివాలయంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ బ్యానర్, పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె .వెంకట రమణా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద మరియు నిరుపేద కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టబడిన పథకమని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలనీ అన్నారు. ఆయుష్మాన్ భవ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆరోగ్యకరమైన భారత్ - సామర్థ్యం గల భారత్ అనే నినాదంతో నేడు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము వారిచే వర్చువల్ విధానంలో ప్రారంభించబడింది అన్నారు. ఈనెల సెప్టెంబర్ 17 నుండి దేశ వ్యాప్తంగా ఆరోగ్య మరియు సంక్షేమ కేంద్రాలు మరియు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల వద్ద వారానికి ఒకసారి ఆరోగ్యమేళాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. శ్రీహరి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధారాణి, జిల్లా టీబీ, లెప్రసి,ఎయిడ్స్ అధికారిని అరుణ సులోచన, ఎస్పీఎంఓ డా. శ్రీనివాసులు తదితర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిగ్ బాస్ అసోసియేట్ స్పాన్సర్'గా హైయర్ ఇండియా



విశాలాంధ్ర-తిరుపతి : గృహోపకరణాలలో గ్లోబల్ లీడర్, హైయర్ అప్లయెన్సెస్ ఇండియా (హైయర్ ఇండియా) రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 కోసం అసోసియేట్ స్పాన్సర్గా వ్యవహరిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు సతీష్ ఎన్ ఎస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టెలివిజన్ షోలలో ఒకటైన 'బిగ్ బాస్ 7 తెలుగు షోను వినూత్నమైన పద్ధతులు అందరిని ఆకర్షించేలా అందిస్తున్నారు. రెండో రాష్ట్రాల తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులు దీనిని ఆదరించడం అభినందనీయమన్నారు. సాంకేతికతతో నడిచే గృహోపకరణాలను అందించడం ద్వారా భారతీయ వినియోగదారుల రోజువారీ జీవితంలోభాగం కావడానికి హైయర్ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. అలాంటి సంస్థ బిగ్ బాస్ 7ను సమర్పించి, ప్రేక్షకులకు అందించడం శుభపరిణామం అన్నారు. మా వినియోగ దారులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించే ఆదరించాలని కోరారు.

శ్రీ వకుళామాతను దర్శించుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పేరూరు బండపై కొలువుదీరిన శ్రీవకుళామాత ను తుడా ఛైర్మెన్, టీటీడీ పాలకమండలి ఎక్స్ అఫిషియో సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దర్శించుకున్నారు.బుధవారం ఆలయం చేరుకున్న మోహిత్ రెడ్డికి ఆలయ ఇన్స్ పెక్టర్ శివకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం మోహిత్ రెడ్డి ఆలయ పరిసరాలను పరిశీలించారు.భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు .చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.మోహిత్ రెడ్డి వెంట తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి పాల్గొన్నారు.

డిఆర్వోను మర్యాద పూర్వకంగా కలిసిన విశ్వం విద్యా సంస్థల అధినేత

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన పెంచల్ కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తున ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజిమెంట్ అసోసియేషన్ రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మరియు రిటైర్డ్ కల్నల్ రెడ్డప్ప తదితరులు ఉన్నారు.

ఆలయాల ధర్మకర్తలతో సమావేశం

విశాలాంధ్ర - వి. కోట : మండలంలోని ఆలయాల ధర్మకర్తలతో స్థానిక పోలీసు స్టేషన్ లో అర్బన్ సిఐ లింగప్ప బుధవారం సమావేశం నిర్వహించారు. రానున్న వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల నుండి నిమజ్జనం వరకు పండుగను సంతోషంగా శాంతియుతంగా జరిగేందుకు అందరి సహకారం కోరారు అలాగే వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా పోలీసులకు తెలిపి అనుమతి పొందాలన్నారు. అలాగే ఏర్పాటు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. పండుగ సమయంలో ఆలయాల ధర్మకర్తలతో పాటు వినాయక చవితి కమిటీలు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఆలూరి సీతారామయ్య, జి. యం. సుబ్బన్న,దవనం భక్త, జి. ఎల్. కార్తికేయ, పూనా రాం, జిల్లా భాజపా అధ్యక్షుడు మైందల రామచంద్రుడు, నాయకులు గోపి నాయుడు, కొంగాటం విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆయుష్మాన్ భవ కార్యక్రమం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : చిన్నపాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఘనంగా ఆయుష్మాన్ భవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం నందు వైద్యాధికారులు డాక్టర్ లావణ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమము చాలా అద్భుతమైనదని మరియు ప్రజలకు చాలా ఉపయోగకరమైన దనియు వివరించారు. అందులోని ముఖ్యాంశాలను తెలియపరచి ఆరోగ్యకరమైన సమాజంతో ఆరోగ్యవంతమైన భారత దేశాన్ని నిర్మించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుపుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా ప్రజా సంక్షేమానికి ఆయుష్మాన్ ఒక వరమ అని తెలియజేశారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమం చాలా గొప్పదని ఉద్దేశించి ఆరోగ్య మేళాలు మరియు రక్తదాన క్యాంపులు, స్వచ్ఛంద అవయవ దాన క్యాంపులు నిర్వహించాలని వైద్య అధికారులను కోరారు . మరియు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల సుబ్రహ్మణ్యం,ఉప సర్పంచ్ మహేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మరియు బాల్ రక్షా భారత్ సిబ్బందులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జగన్మోహన్ రెడ్డి నీ కుట్ర రాజకీయాలు ఇక సాగవు

రిలే నిరాహార దీక్షలో తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్

విశాలాంధ్ర- సత్యవేడు: సీఎం జగన్మోహన్ రెడ్డి నీ కుట్ర రాజకీయాలు ఇక సాగనిచ్చేది లేదని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బాబు గారికి తోడుగా మేము సైతం కార్యక్రమాన్ని టిడిపి నిర్వహించారు.ఈ నేపథ్యంలో టిడిపి ఇంచార్జ్ డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్షకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 9 సంవత్సరాలు,నవ్యాంధ్ర ప్రదేశ్కు ముఖ్యమంత్రిగా పని చేశారని, ఎవరికి ఇబ్బంది కలిగేవిధంగా పరిపాలన చేయలేదన్నారు.అయితే సీఎం జగన్ అధికారంలోకి వచ్చినట్టు నుండి ప్రజా వేదిక కూల్చడం మొదలు అక్రమ అరెస్టుల వరకు విధ్వంసకర పాలన సాగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కేవలం చంద్రబాబును ప్రజల ముందు దోషిగా అవినీతిపరుడుగా చూపించాలన్న తాపత్రయంతోనే ఎలాంటి ఆధారాలు లేని అక్రమ కేసులో అరెస్ట చేస్తున్న పైశాచికానందం పొందడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు.డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ చంద్రబాబు పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసు ఎలాంటి ఆధారం లేదని, అది ఒక తప్పుడు కేసు అన్నారు.ప్రజాబలం ముందు చంద్రబాబును నిజాయితీగా ఎదుర్కోలేక ఇలా అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నాయకులు గుర్రప్ప శెట్టి, పార్తీబన్, ఎండి కుమార్, చాంద్ బాషా, మండేలా, నజీర్ సాహెబ్, బాబు సాహెబ్, రషీద్ భాష, దావుద్, పరశురామ్ శిల్పి, జాన్సన్, షణ్ముగాచ్చారి, దేవానందం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అనుప్పల్లిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని అనుప్పల్లి గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. అనుప్పల్లి గ్రామ శివార్లలో డప్పులు కొట్టి.. టపాకాయలు పేల్చి.. పూల వర్షం కురిపించి.. జేజేలు పలుకుతూ యువత ఘన స్వాగతం పలికారు ముందుగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి విజయం వరించాలని ఆయన ప్రార్థించారు. అనంతరం అనుప్పల్లి అనప్పల్లి హరిజన వాడ, గడ్డకింద పల్లి, ఆది ఆంధ్ర వాడ, ఉప్పులవంక గ్రామాల్లో గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం నాలుగు ఏళ్లుగా అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి వల్లేటి డిల్లీ రాణి, వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,కొర్లగుంట గురునాథ్ రెడ్డి, పంచాయతీ యూత్ అధ్యక్షుడు బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, హరినాథ్ రెడ్డి, బండి చెంగారెడ్డి, లీలా ప్రకాష్ రెడ్డి, బొడ్డు నరహరి రాయలు, పాటూరు మధు, పాటూరు నాధముని, పాటూరు దేవరాజులు,బొడ్డు మధు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మన్నవరం' మాటేమిటి...?

ఎన్ బీపీపీఎల్ పై ఏలికల చిన్నచూపు మూతపడే దిశలో పరిశ్రమ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : 'మన్నవరం' విషయంలో ఏలికలు మాట తప్పుతున్నారు. అధికారంలోకి రాక మునుపు అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పిస్తారు. అధికారంలోకి వచ్చాక మాట మార్చేస్తారు. ఏలికల చిన్నచూపు, నిర్లక్ష్యం ఫలితంగా ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ మూతపడే దుస్థితికి చేరుకుంది. ఈ పరిశ్రమ విషయంలో బీజేపీ, తెలుగుదేశం, వైసీపీ మూడు పార్టీలు మాట తప్పాయి. కేంద్రంలోని బీజేపీ తలచుకుంటే ఈ పరిశ్రమ అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుంది. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద 2010 సెప్టెంబరు 1న ఎన్ టీపీసీ, బీహెచ్ ఈఎల్ సంస్థలు సంయుక్తంగా విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టుకు భూమిపూజ చేశాయి. ఈ భూమిపూజ కార్యక్రమానికి అప్పటి భారత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ స్వయంగా హాజరయ్యారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు అంచనా విలువ రూ.6వేల కోట్లు. ఈ పరిశ్రమ స్థాపనకు మన్నవరం వద్ద 750 ఎకరాలు కేటాయించారు. ఎకరా రూ.1వంతున నామమాత్రపు ధరకు ప్రభుత్వం ఈ పరిశ్రమకు భూమి కేటాయించింది. ఈ పరిశ్రమలో 2014 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉపకరణాల ఉత్పత్తి జరగాల్సి ఉంది. ఇదే విషయాన్ని భూమిపూజకు విచ్చేసిన ప్రధాని మన్మోహన్ సింగ్ స్వయంగా చెప్పారు. ఎన్ టీపీసీ, బీహెచ్ఈఎల్ సంస్థలు మొదట్లో ఉమ్మడిగా రూ.200 కోట్లు ఈ పరిశ్రమ కోసం ఖర్చు చేశాయి. ప్రహరీ, పరిపాలన భవనం, కొంతమేర ఉత్పత్తి కేంద్రం నిర్మించారు. భూమిపూజ చేసిన రెండేళ్లకు విద్యుత్ ఉపకరణాల తయారీ కూడా కొంతమేర ప్రారంభించారు. ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ పనులు మొదట్లో జోరుగా సాగడంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎన్ బీపీపీఎల్ కు అనుబంధంగా సుమారు వంద పరిశ్రమలు వస్తామయని... ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 15వేల మందికి ఉపాధి లభిస్తుందని అప్పట్లో పాలకులు హామీ ఇచ్చారు. పాలకుల మాటలు అందరూ నమ్మారు. అయితే ఈ పరిశ్రమ అభివృద్ధి విషయంలో ఎన్ టీపీసీ, బీహెచ్ఈఎల్ సంస్థల మధ్య సఖ్యత లేక పోవడంతో నిధుల కేటాయింపు సక్రమంగా జరగలేదు. ఈ రెండూ ప్రభుత్వ రంగ సంస్థలు అయినప్పటికీ ఈ సమస్య తీర్చడానికి కేంద్రంలోని పాలకులు శ్రద్ధ చూపలేదు. ఈ కారణంగా ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ పురోగతి ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉండగానే 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో అధికార మార్పిడి జరిగింది. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రాగా... కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. తాము అధికారంలోకి వస్తే 'మన్నవరం'కు మంచి రోజులు తెప్పిస్తామని ఈ రెండు పార్టీల నేతలు ఎన్నికల సమయంలో హామీలు గుప్పించారు. ఎన్నికల తరువాత అప్పట్లో మిత్ర పక్షాలుగా ఉన్న టీడీపీ, బీజేపీ మన్నవరం విద్యుత్ ఉపకరణాల ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. తిరుపతిలో జరిగిన సభలో నరేంద్రమోదీ స్వయంగా మన్నవరం పరిశ్రమ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఆయన పట్టించుకోలేదు. ఈ పరిశ్రమ అభివృద్ధి చేయాలని పార్లమెంటులో కూడా ఇక్కడి నేతలు విన్నవించారు. అనేక వినతిపత్రాలు ఇచ్చారు. అయినా మోదీ ప్రభుత్వం స్పందించ లేదు. ఇలా ఐదేళ్లు గడచి పోయింది. 2019 ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలు మన్నవరంకు పాదయాత్ర చేశారు. అక్కడే బహిరంగ సభ కూడా నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వస్తే వైఎస్ఆర్ కల నెరవేర్చుతామని నాయకులు హామీ ఇచ్చారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే 'మన్నవరం'కు మంచి రోజులు తెప్పిస్తామని స్వయంగా హామీలు గుప్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా ఈ పరిశ్రమ అభివృద్ధి కోసం కనీసం చిల్లి గవ్వ కూడా విడుదల చేయలేదు. ఈయన కూడా హామీని గాలికి వదిలేశారు. కేంద్రంలో వరుసగా రెండవసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ కూడా ఈ పరిశ్రమ గురించి పట్టించు కోలేదు. ఫలితంగా మన్నవరం వద్ద గల ఎన్ బీపీపీఎల్ పరిశ్రమ భవిత ప్రశ్నార్థకంగా మారింది. 15వేల మందికి పైగా ఉపాధి చూపాల్సిన ఈ పరిశ్రమలో నేడు 50మంది ఉద్యోగులు కూడా లేరు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి కూడా జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన్నవరం పరిశ్రమ అభివృద్ధికి నిధులు విడుదల చేయిస్తామని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఆచరణలో మాత్రం నిధులు విడుదల కావడం లేదు. జగన్ అయితే ఈ పరిశ్రమ గురించి ఎక్కడా కనీసం ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. దీనిని బట్టి మన్నవరం పై పాలకులు ఎంత చిన్నచూపు చూస్తున్నారో అర్థమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా స్పందించి మన్నవరంలోని విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు కేటాయించ వలసి ఉంది.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఐరాల : సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 8 వరకు జరుగు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయ వంతం గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు..బుధ వారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జిల్లా కలెక్టర్,ఎస్.పి.వై.రిషాంత్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఎం.ఎస్. బాబు, కాణిపాకందేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ. వెంకటేశు ల తో కలిసి రెవెన్యూ, పోలీసు,ట్రాన్స్కో, ఫైర్, హెల్త్ ఇతర సంబంధిత శాఖలతో సమన్వయసమావేశాన్ని కాణిపాక పరిపాలన భవనం లోని సమావేశపు మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా లో ప్రసిద్ధి చెందిన పవిత్రపుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి అక్టోబర్ 8 వరకు జరగనున్న నేపథ్యం లో ఇందుకు సంబంధించి సంబంధిత శాఖ లు పగడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయ వంతం గా చేసేందుకు చర్యలు చేపట్టాలనిఅధికారులను కలెక్టర్ ఆదేశించారు.. బ్రహ్మోత్సవాలు నిమిత్తం వచ్చే భక్తులకు అత్యంత పకడ్బందీగాభక్తులకుఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు సంతృప్తి స్థాయిలో స్వామి వారి దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలనన్నారుజిల్లా యంత్రాంగం అన్ని శాఖల అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 08573-281281 అని తెలిపారు.దీనికి అను బంధంగా అన్ని శాఖల అధికారులు మూడు షిఫ్టుల లో విధులునిర్వర్తించేలా సిబ్బంది ని కేటాయించాలన్నారు. పారిశుద్ధ్యం, త్రాగు నీరు, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపైఅధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా భక్తులసదుపాయాల పరంగా ఎటువంటి అసౌకర్యం జరిగిన కమాండ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందేలా తద్వారా సంబంధిత శాఖలకుసమాచారం వెళ్లి చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేయడం జరుగుతుందనన్నారు.ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరుగు తున్నదని తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలలో ఈనెల 18 వతేది వినాయక చవితి రోజున, ఈనెల 25 వ తేదీ రథోత్సవం రోజున, అక్టోబర్ 5వ తేదీ కల్పవృక్ష వాహనం రోజున, ఏడవ తేదీ పుష్ప పల్లకి రోజున, 8వ తేదీ తెప్పోత్సవం రోజున ఉదయం 4 గం. ల నుండి రాత్రి 11 గంటల వరకు స్వామివారి దర్శన భాగ్యం ఉంటుందని, మిగిలిన రోజుల్లో ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్వామి వారి దర్శనం చేసుకోవచ్చు అని ఈ విషయాన్ని భక్తులు గుర్తించాలని తెలిపారు..ఎస్పీ మాట్లాడుతూ భక్తుల రద్దీ ని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్ల నిర్వహణ చేపట్టాలని మరియు క్యూలైన్లలో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ అందించేలా ఏర్పాట్లు చేయాలని బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పూతలపట్టు శాసనసభ్యులు ఎం.ఎస్. బాబు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈసారి భక్తుల రద్దీని బట్టి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని ప్రభుత్వం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని బాగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు .కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్స వాలను విజయవంతం చేసేందుకు అందరి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రతి భక్తునికి స్వామివారి దర్శన భాగ్యం సంతృప్తి గా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబరు 18 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహించు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమీక్ష సమావేశం లో జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిపిఓ లక్ష్మి చిత్తూర్ ఆర్డీవో రేణుక, ఏ ఈ ఓ లు ఎస్ వి కృష్ణారెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి సూపరిండెంట్లు తహసీల్దార్ సుశీల, ఎంపీడీఓ నాగరాజు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాబుకు తోడుగా మేము సైతం: తెలుగుదేశం పార్టీనాయకులు

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం చంద్రగిరి టవర్ క్లాక్ కూడలిలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించడానికి విచ్చేసిన పులివర్తి నాని తమ అధినాయకుడు విడుదల అయ్యేంతవరకు ఈ రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు. మొదటి రోజైన బుధవారం చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ మండల నాయకులు కార్యకర్తలు భారీ యెత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ డిజి టెక్ కంపినీ యాజమాన్యం ఈ విషయంగా ఎలాంటి అవినీతి కి ఆస్కారం లేదని తెలిపిందన్నారు. తెలంగాణలో సైతం వేలమందిరోడ్డుపై నిరసన తెలుపుతున్న వేలమంది ఐటి ఉద్యోగులు ఆయన విజన్ ను గుర్తుచేసి బాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా రోడ్డెక్కారన్నారు.తిరుపతి జిల్లా,చంద్రగిరి మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి చోటు చేసుకుందన్న కుట్రతో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబుకు తోడుగా సైకో పాలనకు నిరసనగా "మేము సైతం" అంటూ తిరుపతి రూరల్ మండలం టిడిపి శ్రేణులు ఆ పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బుధవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరంలో చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు .ఉదయం నుంచి సాయంత్రం వరకు శిబిరంలోనే ఉంటూ నాయకులలో, కార్యకర్తలకు ఆత్మ స్థైర్యం నింపారు. వందలాది మంది అభిమానులు నిరాహార దీక్షకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులకు కానీ, ప్రజల ఆస్తులకు గాని ఎలాంటి నష్టం వాటిల్లకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని తమ అధిష్టానం ఆదేశించిందంటే వారికి వున్న ఉన్నత విలువలు ఏమిటో తెలుస్తూ ఉందని చెప్పారు. సైకో జగన్, అభివృద్ధిని కోరుకునే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయటానికి లండన్ నుంచే కుట్రపన్నినా, క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణులు ఏమాత్రం ఆగ్రహానికి పూనుకోలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు ఏడు రాష్ట్రాలలో సీమెన్స్ సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందించిందని ,ఆ రాష్ట్రాలలో ఎక్కడా జరగని అవినీతి మన రాష్ట్రంలోనే జరిగినట్లు మసిబూసి మారేడు కాయ చేయటం వైసిపి ప్రభుత్వ వక్రబుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. వైసిపి ఓడిపోతుందని ఎన్నికల సర్వేలు కోడై కూస్తున్న నేపథ్యంలో టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యం దెబ్బతీయటానికి అధినాయకుడు చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని దేశమంతా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని, జాతీయస్థాయిలో పలు పార్టీల నాయకులు, మీడియా చెబుతుండటాన్ని ఆయన గుర్తు చేశారు. "సామాజిక సేవా బాధ్యత" కింద భావి భారత పౌరులైన యువతను సాంకేతిక నిపుణులుగా తయారు చేయటానికి తాము సేవా భావంతో ముందుకు వచ్చామని, ఇందులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని చెబుతున్న డీజి టెక్ కంపెనీ వ్యాఖ్యలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని నాని ప్రశ్నించారు.నేటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నుంచి నేటికీ కొనసాగుతుందని,అక్కడ జరగని అవినీతి ఏపీలో ఏవిధంగా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సాంకేతిక పరమైన శిక్షణ ఇచ్చి ఎందరో నిరుద్యోగ యువతకు చంద్రబాబు ఉద్యోగ అవకాశం కల్పించారని వివరించారు. చంద్రన్న ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టాలని చూశారని చెప్పారు. అయితే ఉన్న పరిశ్రమలను దౌర్జన్యాలతో రాష్ట్రం నుంచి పారదోలి నిర్వీర్యం చేసిన దానికి తోడు యువతను మరింత కుంగ తీయడానికి ఆర్థిక నేరస్తుడైన , బెయిలు పక్షి జగన్ కంకణం కట్టుకున్న ట్లు తెలుస్తోందన్నారు. సైకో ముఖ్యమంత్రి నియంత పోకడల వల్ల, రాష్ట్ర అభివృద్ధి అంటే పట్టని వైసీపీ మంత్రుల రెచ్చగొట్టే ప్రసంగాలతో రాష్ట్రంలో శాంతిభద్రతుల కు విఘాతం కలుగుతోం ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. సైకో జగన్ కు తోడు కొందరు అధికారులు కూడా సైకో విధానాన్ని అవలంబించడం బాధాకర మన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా,చట్ట వ్యతిరేకంగా, పోలీసు అధికారులపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబును రిమాండ్ కు తరలించిన సీఎం జగన్ త్వరలో అభాసు పాలవుతారని నాని జోస్యం చెప్పారు. అవినీతికి పాల్పడింది ఎవరో? ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని తమ నాయకులు తమకు పదేపదే చెప్పటం లోనే వారికి ప్రజా సంక్షేమం పైన ఉన్న ఆరాటం తెలుస్తూ వుందన్నారు. రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలానికి చెందిన వందలాది మంది నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొనటం ఎంతో ప్రశంసనీయమన్నారు.

రెండవ విడత పాస్టర్లు గౌరవ వేతనం విడుదలపై హర్షం

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి పాస్టర్ల గౌరవ వేతనం రిలీజ్ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మొదటిసారిగా పాస్టర్లను గౌరవ వేతనంతో గౌరవించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధిగమించి నెల నెల గౌరవ వేతనం అందేలా చేసిన ముఖ్యమంత్రికి యావత్ క్రైస్తవ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. ఈనెల ఒక్కొక్కరికి 25వేల రూపాయలు అంటే 5 నెలల గౌరవ వేతనం అందించారు.

రేపు ధర్మకర్తల మండలి సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి ధర్మకర్తల మండలి సభ్యులు. ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

చిత్తూరులో 5 కె రన్

విశాలాంధ్ర -చిత్తూరు: యువతకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి బుధవారం చిత్తూరు నగరంలో 5 కె రన్ నిర్వహించారు. నగరంలోని మెకానికల్ మైదానం నుంచి ఈరన్ పివికేన్ కళాశాల వరకు కొనసాగింది. ఈ ర్యాలీని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ రన్ లో పాల్గొన్న యువతకు విజయ నంద రెడ్డి టీ షర్టులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ కోచ్ బాలాజీ నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వి. కోట పంచాయతీలో 168 కొత్త పింఛన్లు

విశాలాంధ్ర - వి. కోట : మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతీలో కొత్తగా 168 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయి. వీరిలో ఈ నెల ఒకటో తేదిన 70 మందికి పెన్షన్లు అందజేయగా బుధవారం మరో 94 మందికి ఒక్కొక్కరికి 2750 రూపాయలు చొప్పున పెన్షన్లు రాష్ట్ర కార్యదర్శి పి. ఎస్. నాగరాజు, మండల వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ లో అర్హుడికీ పెన్షన్లు అందిస్తామన్నారు. సాంకేతిక కారణాల వల్ల మరో నలుగురికి పెన్షన్లు అందడంలో చిన్న ఆలస్యం చోటుచేసుకుందని తెలిపిన రాష్ట్ర కార్యదర్శి పి. ఎస్. నాగరాజు అతి త్వరలో అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా పెన్షన్లు కోసం అర్హత కలిగి ఉంటే ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ఉన్న వాలంటరీల దగ్గరగానీ, సచివాలయాల్లో కానీ నూతన పెన్షన్ కు దరఖాస్తు చేసుకుంటే, వారికి కూడా పెన్షన్లు అందిస్తామని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి ఛైర్మెన్ అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి యాదవపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - గుడిపాల : అర్హులైన వారికి (396 మందికి) కొత్త పెన్షన్లు మంజూరు చేశారు ప్రభుత్వ పథకాలను అందించటయ్య ధ్యేయంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు. ముఖ్య అతిధులు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాస్ మరియు ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, వసంతాపురం సర్పంచ్ ఎన్ఎస్ రజనీకాంత్ మరియు పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యం ఇక పై చాలా సులభం

అందుబాటులో ఆయుష్మాన్ భవ యాప్

విశాలాంధ్ర - వి. కోట : వైద్యం ఇక పై చాలా సుభమని వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్ అన్నారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన ఆయుష్మాన్ భవ యాప్ ను వైస్ ఎంపీపీ, ఆసుపత్రి ఛైర్మెన్ డా, తమీం ఖాన్ స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి ప్రధాన వైద్యులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ యాప్ తో రోగుల వివరాలు ఆన్ లైన్లో పొందుపరుస్తారని ఇక పై ఏ ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రిలో టోకెన్ కోసం క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేదన్నారు. ఒక సారి ఆసుపత్రికి వెళితే ఆధార్ నంబర్ ద్వారా ఆ రోగి వివరాలు ఆన్లైన్లో పొందుపరుస్తారని తద్వారా రోగి మరో సారి ఆసుపత్రికి వెళితే కేవలం స్కానింగ్ చేసి రోగికి గతంలో అందించిన వైద్యం, ఇచ్చినమందుల వివరాలు తెలుసుకొని చాలా సులభంగా వైద్యం అందిస్తాన్నారు. కార్యక్రమంలో వైద్యులు డా, ప్రవీణ్, డా, కేశువులు, డా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాసంలో పాశురాల ప్రవచనాలకు టిటిడి ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి: పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది డిసెంబరు 17 నుంచి 2024 జనవరి 14వ తేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు చెప్పేందుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టీటీడీ ఆహ్వానిస్తోంది. 2015 నుండి 2023వ సంవత్సరం వరకు తిరుప్పావై ప్రవచనాలు చెప్పిన వారు ఈ సంవత్సరం కూడా అంగీకారం తెలపాల్సిందిగా కోరడమైనది. హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అర్హులైనవారు అక్టోబరు 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు "ప్రత్యేకాధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టీటీడీ, తిరుపతి-517502" అనే చిరునామాకు తమ అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని www.tirumala.org వెబ్సైట్లో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని 9676120226, 8978734947 నంబర్లను కార్యాలయ వేళల్లో సంప్రదించగలరు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

వినాయక చవితి ఉత్సవాలకు రిజిస్ట్రేషన్లు చేసుకోండి:ఆర్సివై టీం సభ్యులు

విశాలాంధ్ర-పుంగనూరు: వినాయక చవితి ఉత్సవాలకు నియోజకవర్గ పరిధిలో గ్రామాల్లోవినాయక బొమ్మలు ఏర్పాటు చేసే వినాయక సేవా సంఘం వారికి భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ లక్కీ డ్రా బహుమతులు ప్రకటించారు. అందులో భాగంగా ఆర్సివై టీం సభ్యులు పట్టణంలోని సునంద నిలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కీ డ్రాలో పాల్గొనే వారికి మొదటి బహుమతిగా ఐదు లక్షల 11 వేల 116 రూపాయలు రెండవ బహుమతి గా రెండు లక్షల 11 వేల 116 రూపాయలు మూడవ బహుమతిగా లక్ష 11 వేల 116 రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే సేవా సంఘాలు ఈనెల 20వ తేదీ వరకు క్రింది నెంబర్లకు 99 63 55 392 , 96 52 42 1699, 944 000 6437తమ పేర్లు నమోదు చేసి అడ్రస్సుఆధార్ కార్డ్ ఇవ్వాలని కోరుచున్నామన్నారు. నమోదు చేసుకున్న ప్రతి వినాయక విగ్రహము దగ్గరకు వచ్చి టీం సభ్యులు పర్యవేక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఈనెల 27వ తేదీన సునందా నిలయంలో లక్కీ డ్రాప్ విజేతలు ప్రకటించి వారికి పైన తెలిపిన నగదును అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సివై టీం సభ్యులు సాంబమూర్తి నగేష్ హరినాథరెడ్డి రమేష్ రాజారెడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపయోగంలో లేని మరుగుదొడ్లు- ఇబ్బందుల్లో ప్రయాణికులు

విశాలాంధ్ర- వరదయ్యపాలెం :వరదయ్య పాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్నటువంటి మూత్ర శాలలు సరైన పర్యవేక్షణ లేక మూతపడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నరు. ఇంతక ముందు వరదరాజు అనే అంగవైకల్య వ్యక్తి ఎంతో కొంత వచ్చేవారి దగ్గర నుండి తీసుకొని, మూత్ర శాలలని పర్యవేక్షించేవారు. ఇపుడు అతను మరణించడంతో మూత్రశాలలు మూసి ఉంచడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఆర్టీసీ అధికారులు స్పందించి మూత్ర శాలలు ఉపయోగం లోకి తీసుకురావాలి అని ప్రజలు, ప్రయాణికులు కోరుకుంతున్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారు
రాష్ట్ర బీసీ సాధికార సమితి కార్యదర్శి మేళ్ల వేణుగోపాల్ నాయుడు

విశాలాంధ్ర - యర్రావారిపాలెం : పతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయించడం దారుణం అంటూ వేణుగోపాల్ నాయుడు అన్నారు. బుధవారం యర్రావారిపాలెం లో మీడియా తో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌పై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. అసలు స్కామ్ జరగని చోట ఏదో జరిగిందని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారని వేణు ఫైర్ అయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ లో ప్రతి పైసాకు లెక్క చూపిస్తామని అధికారులు అంటుంటే వాటిని ఎందుకు పరిగణలోకి తీసుకెళ్లలేదన్నారు. ఈ కేసులో అరెస్టులు చేయాల్సి వస్తే అధికారులను చేయాలని అలా కాకుండా చంద్రబాబును నేరుగా ఎందుకు టార్గెట్ చేశారన్నారు. ఈ అరెస్ట్ మమ్మల్ని ఎంతో బాధించిందని కానీ తాము ఎక్కడా కుంగిపోలేదని మరింత ఉత్సాహంతో పని చేసి ఆయన్ని కాపాడుకుంటామన్నారు. ఆయన బయటకు వచ్చే వరకు ఏదో ఒక రూపంలో నిరసలు వ్యక్తం చేస్తామన్నారు. ఇది కేవలం చంద్రబాబు కోసమో మా కోసమో చేయడం లేదని ఇది ప్రజల కోసం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుయువత అధ్యక్షులు ఆలుగంటి నిరంజన్, యువత ప్రధాన కార్యదర్శి బొమ్మల జగదీష్ పాల్గొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల బీభత్సం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం పాళెం, దేవళంపేట పంచాయతీ పరిధిలోని పంట పొలాలపై మంగళవారం రాత్రి ఏనుగులు బీభత్సం సృష్టించి పంటలను ధ్వంసం చేశాయి. రైతులు నారాయణ పొలంలోని వరి పంటను, మున స్వామి పొలంలోని మామిడి చెట్లు, డ్రిప్పు పైపులు, వెంకటరమణ పొలంలో బొప్పాయి చెట్లను పలువురు రైతుల పొలాల్లో మామిడి చెట్లను, కంచెను ధ్వంసం చేశాయి. ఏనుగులు ధ్వంసం చేసిన పంట పొలాలను బుధవారం జడ్పిటిసి మురళీధర్, చిత్తూరు వెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణారెడ్డి, ఈస్ట్ రేంజ్ ఆఫీసర్ థామస్ సుకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ ఏనుగుల ధ్వంసంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయశంకర్, ఎఫ్ ఎస్ ఓ కుప్పు స్వామి, ఎఫ్‌బిఓలు హరిప్రియ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - పాకాల : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి బాబ్జి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ బాబ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలంటే మంచి ఫిట్‌నెస్ కలిగి వ్యాయామ ఉపాధ్యాయులు నేర్పించే మెలుకువలను గుర్తించుకోవాలన్నారు. ఉత్తమ క్రీడాకారులుగా మండల స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎంఈఓ లింగయ్య, ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక చవితికి పోలీసుల సూచనలు :సిఐ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో వినాయక చవితి సందర్భంగా భక్తులు వారి కి సంబంధించిన ప్రాంతాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటే పోలీసులు సూచనలను తప్పక పాటించాలని భక్తులు ను కోరారు. అందులో భాగంగానే వినాయకుడి విగ్రహం దగ్గర ఏర్పాటు చేసుకొను సౌండ్ సిస్టం మైక్ ను ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు తగినంత శబ్దం తో ఉపయోగించాలి. వాహనముల రాక పోకలకు ఎలాంటి అంతరాయము కలగ కుండా రోడ్డు మార్జిన్ లో వినాయకుడి మండపంలు నిర్మించుకోవాలి. వినాయకుడి మండపములు దగ్గర 24 గంటలు వాలంటీర్లు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి. వినాయకుడి మండపముల దగ్గర విద్యుత్ కొరకు విద్యుత్ శాఖ వారిచే పర్మిషన్ తీసుకోవలెను. వినాయకుడి విగ్రహములు ఊరేగింపు సమయంలో ఎవరు మద్యం సేవించరాదు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదు. వినాయకుడి విగ్రహములు నిమజ్జన సమయంలో చిన్నపిల్లలను, వృద్ధులను నిమజ్జన ప్రదేశం దగ్గరకు తీసుకొని వెళ్ళరాదు. వినాయకుడి విగ్రహములు నిమజ్జనం ప్రక్రియ సాయంత్రం 6 గంటల లోపలే పూర్తి చేయవలెను. పైవన్నియు పాటిస్తూ అధికారులు యొక్క అనుమతి పొందాలని సోమల ఎస్.ఐ. సి.వి.నరసింహులు తెలిపారు.

ఆయుష్మాన్ భవతో ప్రతి ఇంటికి ఆరోగ్యం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె మండలం నెల్లిపట్ల గ్రామం నందు ఆయుష్మాన్ భవ కార్యక్రమము సర్పంచ్ చిన్న బుడ్డమ్మ ఆధ్వర్యంలో నెల్లిపట్ల గ్రామం నందు ప్రారంభోత్సవం బుధవారం జరిగినది సావిత్రి హెల్త్ ఎడ్యుకే టర్, లీలా సి హెచ్ ఓ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమంతో ప్రతి ఇంటికి ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు మానసిక వ్యాధుల మొదలగు పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరుగుతుంది మరియు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమవుతుందని ప్రతి ఇల్లు సర్వే జరిపి వైద్య సేవలు అందించబడును అవసరమైన వారిని వైద్య శిబిరానికి తరలించబడును ప్రస్తుతము జరుగుచున్న మిషన్ ఇంద్రధనస్సు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నందు సావిత్రి ఆరోగ్య విద్య బోధిస్తూ వ్యాధి నిరోధక టీకాల వలన పిల్లలు ప్రాణాంతకమైన వ్యాధుల నుండి రక్షింపబడతారని సకాలంలో పిల్లలకు టీకాలు వేయించాలని మరియు తల్లిపాలు ప్రాముఖ్యత కుటుంబ నియంత్రణ గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ విజయ చందర్, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం రెడ్డి భూ ఆశలు పాల్గొన్నారు.

విజయ డయిరీ ఎదుట కార్మికుల నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరులోని సహకార విజయ దేయిరి కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని విజయ కార్మికులకు పెండింగ్ జీతాలు మంజూరు చేయాలని చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సిపిఐ , ఏఐటియుసి నేతలు డిమాండ్ చేశారు.చిత్తూరు జిల్లా కేంద్రంలోని చిత్తూరు విజయ డైరీ లో పనిచేసిన కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి దేయిరి ముందు దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, సిఐటియు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలోని పేరు ప్రఖ్యాతిగాంచిన విజయ దేయిరి మూతపడటంతో కార్మికులు కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని తద్వారా రోజు పూట గడవక కార్మికుల కుటుంబాలు మానసిక శోభ తో జీవనం కొనసాగిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారని, సుమారు 20 మంది కార్మికులు కూడా చనిపోయారని వారి కుటుంబాలను రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతున్నదని విమర్శించారు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు పెండింగ్ జీతాలను మంజూరు చేయాలని, ఇప్పటికీ సర్వీసులో ఉన్న కార్మికులకు ఉద్యోగాలు కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబాలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో విజయ డైరీ కార్మికుల చేస్తున్న పోరాటానికి సిపిఐ, ఏఐటియుసి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఏఐటీయూసీ నాయకులు కే . మనీ,దాసరి చంద్ర , కే.రమాదేవి,పి. రఘు,లత, సిఐటియు జిల్లా కార్యదర్శి కాంచీపురం సురేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయండి:ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నగర పాలక అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ లతో కలిసి శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులతో గడపగడపకు మన ప్రభుత్వం, సాధారణ నిధులతో చేపట్టిన పనులు, 15వ ఆర్థిక సంఘంతో చేపట్టిన పనులపై సమీక్షించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. పనులకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి, టెండర్ల స్థాయిలో ఎన్ని ఉన్నాయి, టెండర్లు పూర్తయిన వాటిని సత్వరం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించి బిల్లుల ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అధిక ప్రాధాన్యత ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హైరోడ్డు విస్తరణ చేపట్టాలని, స్మార్ట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్యం మరింత మెరుగుపరచాలని, డ్రైనేజీలో పూడిక తొలగించే పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లు, దుకాణాలకు సంబంధించి రెవిన్యూ వసూళ్లు పూర్తిస్థాయిలో చేపట్టి ఆదాయాన్ని పెంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ గోవర్ధన్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే జగనన్న లక్ష్యం :డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పేదల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం సర్పంచ్లు గుణవతి లోకనాథం నాయుడు , నవీన, వైఎస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ముక్కరవాని పల్లి, కత్తెరపల్లి పంచాయతీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాక్షస మనస్తత్వం ఉన్న వారి మాటలు నమ్మితే సంక్షేమ పథకాలు దూరమవుతుందని చెప్పారు. విధంగా గంగమాంబాపురం, కత్తిపల్లి గ్రామాల్లో విద్యుత్ లైన్లు ఇళ్లపై ఉందని తొలగించాలని, అలాగే కత్తెరపల్లి బీసీ కాలనీలో 99 కేవీ లైన్లు ఇళ్లపై ప్రమాదకరంగా ఉందని మంత్రికి చెప్పడంతో వెంటనే తొలగించాలను ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని విద్యుత్ ఏఈ రియాజు ను ఆదేశించారు. ఈ క్రమంలోభాగంగా గంగమాంబాపురం, కత్తెరపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి యూనిఫామ్లు, ట్యాబ్లు, అమ్మ ఒడి పథకాన్ని ఎవ్వరు ఇస్తున్నారని అడగడంతో విద్యార్థులు జగన్మామయ్య ఇస్తున్నాడని చెప్పడంతో మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, వైఎస్సార్సిపి నాయకులు కృష్ణ రెడ్డి రాజగోపాల్ రెడ్డి,పట్టాభిరెడ్డి, మురాజీరెడ్డి, సతీష్, సుబ్రమణ్యం, కుప్పయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి,పురంధర్, ధనంజయవర్మ, మురళీ కృష్ణారెడ్డి, ప్రేమనాథ్రెడ్డి, చందు, అధ్యక్షుడు లోకనాధరెడ్డి, ఎంపీటీసీలు, శ్రీనివాసులురెడ్డి, దేశమ్మ, సర్పంచ్(ఎంఎం విలాసం) పవన్, మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, మునికృష్ణ, పద్మనాభరెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, తహసీల్దార్ రవికుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పలువురు పాల్గొన్నారు.

తిరుపతిలో కలిపేవరకు పోరాటం ఆగదు:జనసేన ఇన్చార్జి

- సర్వసభ్య సమావేశపు ప్రతిపాదన ఏమైంది - రోడ్డు పై గుండు గీయించుకుని విన్నూత్న నిరసన
-జనాలను పట్టించుకోని జల్సా స్వామి: జనసేన ఇన్చార్జి యుగంధర్.

విశాలాంధ్ర-వెదురుకుప్పం:గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం, కార్వేటినగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని జనసేన, బిజెపి, అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో పచ్చికాపల్లం కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జి యుగంధర్ మాట్లాడుతూ విలీనాన్ని రెండు మండలాల ప్రజలు కోరుకుంటున్నారనీ, నీ అభ్యంతరం ఏమిటి స్వామి అని ఉపముఖ్యమంత్రి మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమధ్య వెదురు కుప్పం మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశపు ప్రతిపాదన ఏమైంది? అది అక్కడి వరకేనా? లేదా ప్రతిపాదనలు పంపారా? లేక ఉత్తుత్తి ప్రతిపాదనా? అని ఎద్దేవా చేశారు.ప్రజలకు అవసరమైంది, ప్రజా ప్రతినిధులకు ఎందుకు అవసరం లేదు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాలను పట్టించుకోని జల్సా స్వామి విహారయాత్రలు చేసుకుంటున్నారన్నారు.ఇప్పటికైనా రెండు మండలాల ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు.ఈ విషయంలో రెండు మండలాల ప్రజాప్రతినిధులు అనగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ముక్తకంఠంతో ఉపముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.ఈసారి ఎన్నికల్లో టికెట్ కోల్పోయే రోజా రెండు మండలాలను తిరుపతిలో కలిపినప్పుడు, నీకంటే తక్కువ పదవిలో ఉన్న పెద్దిరెడ్డి రెండు మండలాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుండగా,ఉపముఖ్యమంత్రి స్థాయిలో మౌనవహిస్తుండడం చేతగానితనానికి నిదర్శనం అన్నారు. జెరూసలేములో జల్సా నీకోసం వెళ్తే, రెండు మండలాల ప్రజలు జల్సా చేసుకొనేటట్టు వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి గుండు గీయించుకొని నిరసన తెలియజేశారు. ఈ క్రమంలో పచ్చికాపల్లంలో ఉన్న వివిధ షాపు యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసేసి ధర్నాలో పాల్గొన్నారు. రెండు మండలాల ప్రజలకు న్యాయం జరిగనప్పుడు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, వచ్చే బుధవారము వెదురు కుప్పం మండల కేంద్రంలో వంట వార్పు కార్యక్రమంతో నిరసన తెలియజేసి, చివరికి తిరుపతిలో కలిసేంతవరకు పోరాటం ఆగదని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు సతీష్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు హనుమంత రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు తిరుమల చారి, జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి నరేష్, జీడి నెల్లూరు మండల బూత్ కన్వీనర్ తులసి రామ్, మండల ఉపాధ్యక్షులు రషీద్, బిజెపి బూత్ కమిటీ ఇంచార్జి ప్రభాకర్ రాజు, జిల్లా కార్యదర్శులు లక్ష్మి, హరినాథ్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపధ్యక్షులు విశ్వనాధ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గోవిందు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు జ్యోతిశ్వర్, హేమ శేఖర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సతీష్, జనసైనికులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర -పలమనేరు: రూరల్ మండలంలోని మండపేట సచివాలయంలో నూతనగా 38 పెన్షన్లు మంజూరు అయినట్లు రూరల్ మండల వైసీపీ కన్వీనర్ బాలాజీ నాయుడు, తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రమేష్, శ్రీనివాసులు ఎర్రయ్య, సెక్రటరీ బాలరాజు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీబోయకొండ గంగమ్మ ఆలయం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చౌడేపల్లి : శ్రీబోయకొండ గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.దేవస్థాన ఆదాయం 58 రోజులకుగాను నగదు రూపంలో రూ. 64,66,529.00మరియు బంగారు 35 గ్రాములు,వెండి 594 గ్రాములు,యుఎస్ఏ (50 డాలర్స్) 1 నెం,యుఎస్ఏ (1 డాలర్) 1 నెం,ఫిలిప్పైన్స్ (20 పిసో) 1 నెం,సౌదీ అరేబియన్ (వన్ రియల్) 1 నెం,కువైట్ (క్వార్టర్ డినార్) -1 నెం మరియు శ్రీరణభేరి గంగమ్మ దేవస్థానం ఆదాయం రూ.48,612.00 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు,మదనపల్లి ఇన్స్పెక్టర్ ఏ.రవి కిరణ్ కుమార్ రెడ్డి,చౌడేపల్లి పోలీస్ సిబ్బంది,సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం:మంత్రి పెద్ది రెడ్డి

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుడిపల్లి మండలం సంగనపల్లి లో వున్న శ్రీ ప్రసన్న మల్లేశ్వర స్వామి దేవాలయ మహా కుంభాబిషేకంలో పాల్గొన్నారు. స్వామి వారికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ప్రసన్న మల్లేశ్వర స్వామి కొలువైయున్న మల్లప్ప కొండను సందర్శించారు. తరచూ మల్లప్ప కొండపై వెలసియున్న మల్లేశ్వర స్వామివారిని ఆంధ్ర తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తాదులు వచ్చి దర్శించుకుంటారు అని, అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని ఎమ్మెల్సీ భరత్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి తెలియజేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్థానిక నేత ఎమ్మెల్సీ భరత్ తో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని, మళ్ళప్ప కొండను మరింత అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి ఎస్. రెడ్డప్ప, ఎమ్మెల్సీ కే.ఆర్.జే. భరత్ , రేస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, ఏ ఎంసీ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీపీ వరలక్ష్మి గోపి, జెడ్పీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు, వైద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట
-డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు, వైద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. కత్తెరపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి సర్పంచ్ నవీన ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యులు దైవాంశ సంభూతులని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సౌకర్యాలు అందించాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలన్నారు. రోగుల పట్టల వైద్య సిబ్బంది స్నేహభావంగా మెలిగి వైద్యం అందించాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గోపినాథ్, డాక్టర్ యూసఫ్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ హేమశ్రీ, ఎంపీపీ లతబాలాజీ, వైస్ ఎంపీపీ కార్తీర్రెడ్డి. కృష్ణారెడ్డి,మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, లోకనాథనాయుడు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఈత పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండలం లోని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్న తెలుగు అధ్యాపకులు చంద్రబాబు ఇటీవల విజయవాడలో నిర్వహించిన అంతర్ జిల్లా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడల్లో 200 మీటర్ల ఈత పోటీలో ప్రథమ స్థానం సాధించారు. ఈ క్రమంలో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సహచర అధ్యాపకులు, సిబ్బంది ఆయనను అభినందించి, విద్యార్థులను ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.ఈయన ఎంపిక పై స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలను పరిశుభ్రత వాతావరణంలో ఉంచాలి

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు:- పాఠశాలలను పరిశుభ్రత వాతావరణం లో ఉంచాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల జట్టు ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల పరిశుభ్రత చేతుల శుభ్రత మరుగుదొడ్ల శుభ్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలల్లో పరిశుభ్రత ఉన్నప్పుడే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసిస్తారని అన్నారు. అనంతరం పరిశుభ్రత పనిముట్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య,వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్, హెచ్ఎం సూర్యనారాయణ, వైసిపి నాయకులు నాదముని రెడ్డి, దామోదర్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్ సి .ఆర్. పి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తనిఖీలు:ఏవో

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో బుధవారం క్షేత్ర స్థాయిలో ఈ పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ .ఈ క్రమం లో ఆయన నంజంపేట మరియు 81 చిన్న ఉప్పరపల్లి రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ సందర్శించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వేరుసెనగ పంట వేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా వేయడానికి ఇచ్చిన ఉలవలు పంపిణీ ఆన్లైన్ లో తనిఖీ చేశారు. ఉలవలు తీసుకున్న రైతులందరూ తమ పొలాలలో విత్తుకోవాలి అని తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్ర అధికారులు చేస్తున్న ఈ పంట నమోదు లిస్ట్ లో చూసి కొంతమంది రైతుల పొలాలను సందర్శించి వాస్తవాలను రైతులను అడిగి తెలుసుకుని, అన్ని ప్రభుత్వ రాయితీ పథకాలకు ఈ పంట నమోదు ప్రామాణికం కాబట్టి చాలా జాగ్రత్తగా ఈ పంట నమోదు చేయాలని, రైతులు వేసిన ప్రతి పంట బుకింగ్ లోకి రావాలని ఆదేశించారు.ఈ-పంట నమోదులో తప్పులు దొర్లితే ఖచ్చితంగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్, ఏవో సుధాకర్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రాధిక, కుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని జడ్పిటిసి టి.మురళీధర్, ఎంపీపీ డి. సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మండలానికి నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముని తుకారాం, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, సర్పంచ్ రాణి, ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజు ప్రసాద్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-పలమనేరు :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పలమనేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో పలమనేరు మండల నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గంగవరం, పట్టణ టిడిపి శ్రేణులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు మల్లీశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పిళ్ళే, రామ్మూర్తి నాయుడు, సెల్వరాజ్, వెంకట మునిరెడ్డి తదితరులు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాజకీయ కక్ష సాధింపుతో చంద్రబాబుపై అక్రమ కేసును బనాయించి జైలు పాలు చేయాలనుకోవడం జగన్ పైశాచికత్వానికి నిదర్శనం అన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన తమ అధినేత చంద్రబాబు నాయకత్వంలో ప్రజల పక్షన పోరాటాలు చేస్తూనే ఉంటామని,రానున్న ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ గెలుపునకుకృషి చేద్దామని పిలుపునిచ్చారు. చంద్రబాబును విడుదల చేసే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ నాయకులు ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు,నాగరాజు,ఖాజా, మదన్,సుధాకర్,పర్వీన్, భాస్కర్, మురళి, వెంకటరమణ, చిన్ని,శ్రీధర్, రెడ్డప్ప, గంగవరం మండల నాయకులు పలమనేరు మండల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

కుక్కంబాకం భూములను దళితులకు పంచండి:సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండలంలోని కుక్కంబాకం రెవెన్యూలోని సర్వే నెంబరు 81 లోని 82 ఎకరాల భూమిని పేద దళితులకు పంపిణీ చేయాలని బుధవారం సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిన్ని రాజ్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని భూముల అన్యాక్రాంతం జరగడం భూవిధ వివాదాలు ఏర్పడడంతో అర్హులైన పేదలు భూమి లేక నిరుపేదలుగా మిగిలిపోతున్నారన్నారు. భూ వివాదంలో మండలం మొదటి స్థానంలో ఉందన్నారు వందలాది ఎకరాల భూములను, 'పప్పు బెల్లం'లా పంచారని దుయ్యబట్టారు. మండలంలోని కంచన పుత్తూరు, కుక్కబాకం నీర్పాకోట, గాజుల పెళ్లూరు, పెద్దపాలివేడు,పుత్తేరి, కొత్తపాలెం, గోవిందప్ప నాయుడు కండ్రిగ, తదితర గ్రామాలలో వందలాది ఎకరాల భూములు ఇప్పటికే బినామీ పేర్లతో, స్థానికేతురులు చేతిలో ఉన్నాయన్నారు ఈ భూములపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన స్థానిక పేద ప్రజలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. మండల వైఎస్ఆర్సిపి ఉన్నత స్థాయి నాయకుడుపై కేసు పెట్టాలన్నారు. గత నాలుగున్నర సంవత్సరములుగా బి ఎన్ కండ్రిగ మండలంలో పనిచేసిన తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే రెవిన్యూ సిబ్బంది ఆయనకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కుక్కంబాకంలో శ్రీదేవి అనే మహిళ వద్ద వైఎస్ఆర్సిపి మండల పార్టీ నాయకుడు లక్ష రూపాయలు తీసుకొని బోగస్ పట్టాదారు పాసుపుస్తకంఇవ్వడం అందులో మిరప పంట సాగు చేసుకోవడం, రెవెన్యూ అధికారులు ఆ భూములపై హైకోర్టులో స్టేటస్కో ఉందని మిరప పంటను ధ్వంసం చేయడం చర్యలకు రెవెన్యూ అధికారులు పాల్పడడంతో సదరు శ్రీదేవి భర్త కారణి సత్యమూర్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం రెవెన్యూ అధికారులు పార్టీ నాయకుల మోసకారితనానికి ఇది మచ్చుతునకన్నారు. కుక్కంబాకు దళితుల సమాచారం మేరకు ఈయన భూములను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత నాయకులు సుబ్రహ్మణ్యం,రాజయ్య, వీర రాఘవులు, జగన్,మురళి, రాగయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడులో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు.బుధవారం రెవెన్యూ అధికారులు కేటాయించిన వారపు సంత పక్కనే ఉన్న గంగ స్థలంలో ఎమ్మెల్యే ఆదిమూలం కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. సర్వే నెంబరు 352/8 లో 50 సెంట్లు భూమిని అంబేద్కర్ కమ్యూనిటీ భవనానికి 2019లోని అధికారులు కేటాయించారు. బుధవారం ఎమ్మెల్యే ఆదిమూలం,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సోమశేఖర్,అంబేద్కర్ సంఘం నాయకులు బందెల బాలయ్య,రాజా,రమణ తదితరులతో కలిసి అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండలంలో మిగులు ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ షేక్ జరీనా కోరారు.దీంతో పాటు భూ బకాసురుల గుప్పెట్లో ఉన్న ప్రభుత్వ భూములు కూడా గుర్తించి వాటిని విముక్తి చేయించడానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ సభ్యులు సురేష్, వైయస్ఆర్సీపీ నాయకులు పునీత్ కుమార్,,రాబర్ట్,సురేష్ కుమార్ రాబిన్,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,ఎంపీ రవి,పలని,జోసఫ్,ఎంఈఓ రవి,రెవెన్యూ ఆర్ఐ కిరణ్ కుమార్,మండలసర్వేయర్ వెంకటేశులు,పిఆర్ ఇన్చార్జిఏఈ దేవి ప్రసాద్ పాల్గొన్నారు.

చింతవరంలో సామాజికభద్రతా పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు : వృద్దులు, వికలాంగులు మరియు వితంతుమహిళలు అందరికి కలిపి మొత్తం 16 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతా ఫించన్లు మంజూరు చేయడం తో బుధవారం ఎంపిటిసి పాలూరు మాధవి, సర్పంచ్ సుగుణమ్మల చేతుల మీద నగదును వలంటీర్లు అందచేసారు. ఎంపిటిసి ముఖ్యమంత్రి పేదల సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, తద్వారా జగన్మోహన్ రెడ్డిని అత్యదిక మెజారిటీ తో తిరిగి 2024 సంవత్సరం లో జరగబోయే సాదారణ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. రెండవసారి ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని ప్రకటించారు.

కుప్పంబాదూరులో పోషణ మాసోత్సవం

విశాలాంధ్ర- రామచంద్రాపురం : మండలంలోని కుప్పం బాదూరులో బుధవారం సుపోషిత భారత్ సాక్షర స్వసక్త పోషక ఆహారాల లోపాలను నిరక్షరాస్యత లేని స్వయంశక్తిగల ఆంధ్రప్రదేశ్ వీటిపై వివరించడం జరిగిందని డాక్టర్ పూర్ణ తెలిపారు శపసవం తర్వాత తల్లి శిశువు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు ఈకార్యక్రమంలో ఐసిడిసి సూపర్ వైజర్ రేవతి, ఎ యస్ ఎం గిరిజమ్మ,మాలతి, శాంతి,కుప్పమ్మ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు

నేడు, రేపు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండల పరిధిలో గురు, శుక్రవారం స్కూల్ గేమ్స్ సెలక్షన్లు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్ పీ బీ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ ఎంపికలు గురువారం అథ్లెటిక్స్, జెమ్స్, త్రోస్, కోకో, టెన్నికాయిట్, త్రో బాల్, వాలీబాల్... శుక్రవారం అథ్లెటిక్స్ ఆల్ రన్స్, బ్యాడ్మింటన్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, యోగ క్రీడలకు సంబంధించి అండర్- 14, అండర్-17 విభాగాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలకు గ్రామీణ, పట్టణ పరిధిలోని 17 ఏళ్లలోపు బాల, బాలికలు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు మండల కో-ఆర్డినేటర్ వెంకటముని (9985667750)ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ ఎంపికలకు మండలంలోని అన్ని యాజమాన్యాలకు చెందిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పీఈటీలు, పీడీలను రిలీవ్ చేసి పంపవలసిందిగా వారు పేర్కొన్నారు.

చంద్రబాబుకి తోడుగా మేము సైతం

విశాలాంధ్ర-చిట్టమూరు: తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల టిడిపి అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు అధ్యక్షతన గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం బాబు గారికి తోడుగా మేము సైతం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు,నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పక్షపాత ధోరణితో కక్షపూరితంగా లేనిపోని ఆధారాలు లేని కేసులు పెట్టి స్కిల్ డెవలప్మెంట్ కేసుల్లో ఆయనను జైలుకు పంపడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడుకి అండగా తెలుగుదేశం పార్టీని మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేంతవరకు ప్రతిరోజు ప్రతి టిడిపి కార్యకర్త మొదలు నాయకుని వరకు ఆయనకు అండగా ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు వేదనపర్తి రాజగోపాల్ రెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జి. చిన్నారావు, తెలుగు యువత మండల అధ్యక్షులు దొడ్డగా వెంకటరమణ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కామిరెడ్డి సునీల్ రెడ్డి,బీసీ నాయకులు ఈశ్వవాక కస్తూరయ్యా, కాపులూరుచెంచు రామాచారి, పార్లమెంట్ రైతు కార్యదర్శి మారం రెడ్డి జనార్దన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,యాకసిరి బూత్ కమిటీ కన్వీనర్ వేగూరు అశోక్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలా ఆనంద్ ను కలిసిన డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియమింప బడిన డాక్టర్ చంద్రప్ప బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కోలా ఆనంద్ ను దుశ్శాలువతో సన్మానించారు. బీజేపీ బలోపేతం ఎలా చేయాలనే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గరికపాటి రమేష్ బాబు, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, అమరనాథ్, భరత్ నాయుడు, ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15న విజయవాడలో జరిగే

అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరుపతి :అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ సభను జయప్రదం చేయాలని తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బొల్లంకొండ శ్రీనివాస్ పిలుపు.రాబోవు ఎలక్షన్స్‌లో మన అగ్రిగోల్డ్ బాధితుల ఓటు బ్యాంకు ఎంతవుంది మన శంఖారావ బహిరంగ సభ ద్వారానాయకులకు తెలిసి కనివిప్పు కలిగేలా ప్రభంజనంలా ప్రతి ఒక్కరూ కనకదుర్గమ్మ పాదాల చెంత జరిగే శంఖారావ సభ ద్వారా తెలియజేయాలి. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా జరిగే పోరాటంలో బాగంగా అందరి భాగస్వామ్యంతో జరిగే శంఖారావ బహిరంగ సభను విజయవంతం చేయాలని, రాష్ట్రంలో ఉన్న బాధితులంతా ఒకే వేదిక మీదకు వచ్చి మేనిఫెస్టోలో ఎవరైతే మా సమస్యను పరిష్కరిస్తామని తెలియజేస్తారో వారికే మా ఓటు అని గొంతెత్తి మన నినాదం ద్వారా తెలియజేయాలని తిరుపతి గంధమనేని శివయ్య భవన్ ఆవరణలో జరిగిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బొల్లంకొండ శ్రీనివాస్ తెలియజేసినారు. టి.జనార్ధన్, ఉమ్మడి జిల్లాల గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి మొఖం చాటేయడం చాలా బాధాకరం. 40 వేల కోట్ల ఆస్తులు వున్నా సమస్య పరిష్కారానికి మార్గం చూపకుండా కాలయాపన చేయడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి అని ఒక్కానించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సమస్య పూర్తి పరిష్కారమయ్యే వరకు తమ పూర్తి మద్దతు వుంటుందని తెలిపారు.వీఈ కార్యక్రమలో బెల్లంకొండ శ్రీనివాసులు-అధ్యక్షులు, టి.జనార్ధన్-గౌరవాధ్యక్షులు, పి.మురళి-సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి, జె.విశ్వనాథ్-సిపిఐ తిరుపతి నగర కార్యదర్శి, కె.రాధాకృష్ణ-ఎఐటియుసి జిల్లా ప్రధాక కార్యదర్శి, కె.రామచంద్రయ్య-తిరుమల కార్యదర్శి, రాధాకృష్ణ-ఎఐఎస్ఎఫ్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

మంచి పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలి : కలెక్టర్

స్పెషల్ సబ్ జైలులో రిమాండ్ ఖైదీలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి : శారీరకంగా భాగుంటేనే, ఆలోచనలు చక్కగా ఉంటాయని అందుకే వైద్యపరీక్షలు నిర్వహించి మీ ఆరోగ్యం కాపాడాలనే వుద్దేశ్యంతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసామని తెలిసో తెలియకో ఆవేశంలో తప్పులు చేసి ఇక్కడ రిమాండ్‌లో ఉన్నవారేనని ఇక్కడి నుండి విడుదలయి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని, సమాజానికి మీరు ఉపయోగపడేలా సమాజం మిమ్మలను పొగిడే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక స్పెషల్ సబ్ జైలులో వున్న 171 రిమాండ్ ఖైదీలకు, మరో నెలలో విడుదల కానున్న ముగ్గురికి కలిపి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించగా, స్పెషల్ సబ్ జైలు సూపరింటేన్డేంట్ గురుశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సబ్ జైలు లో రిమాండ్ వున్న మీరు ఆరోగ్యంగా వుండాలని, నేడు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యంగా వుంటే ఆలోచనా విధానాలు బాగుంటాయని ఇప్పుడు మీకు ఇక్కడ సమయం ఉంటుందని ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. జైలులో లాగా ఇక్కడ శారీరక పనులు ఉండవని అందుకే మీకోసం యోగా క్లాసులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోనున్నామని యోగా చేస్తే యోగా బోధనలు వింటే సమాజంలో మంచి పౌరులుగా జీవనం సాగిస్తారని తప్పులు చేసే ఆలోచన రాదని అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అవసరమని ఇక్కడ మీకు సమయం ఉంటుందని దృష్టి పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా టిబి, ఎయిడ్స్ , లెప్రసీ కంట్రోల్ అధికారిణి అరుణసులోచనా దేవి, డిఐఓ శాంతకుమారి, డిపిఎం ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెచ్ఐవి , టిబి, హెపటైటిస్ బిసి, ఎస్‌టిఐ వంటి పరీక్షలు వైద్య బృందం ఏర్పాటుతో చేపట్టి అవసరమైన మందులు అందించారు.

అబ్బురపరిచిన మాక్ జి20 సదస్సు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం నిర్వహించిన మాక్ జి20 సదస్సు అబ్బుర పరిచింది. 20 దేశాల ప్రతినిధులుగానూ... 9 దేశాల ఆహ్వానితులుగానూ పాల్గొని ఆయా దేశాలలో వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలైన పర్యావరణ పరిరక్షణ, భూమి వేడెక్కడం, నీటి కొరత, ఆహార కొరత, పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బనం, నేరాలు, యుద్ధాలు ప్రపంచ శాంతి మొదలగు అంశాలపై చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నట్లు వాటిని అమలు చేస్తున్నట్లు, సంతకాలు చేసి మాదిరి జి-20 ని అనుకరించారు. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ కొరియా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, యూరోపియన్ యూనియన్ కమిషన్ మొదలగు దేశాలు సభ్యులుగా నటించడం జరిగింది. ఆయా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను జి20 ముందు ముందుంచారు. అదేవిధంగా ఆహ్వాన దేశాలుగా తొమ్మిది దేశాలు పాత్రలను విద్యార్థులు పోషించారు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంస్థ ప్రతినిధులుగా కూడా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాత్రలను నిర్వహించారు. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులందరూ ఈ సదస్సులో పాల్గొన్నారు. నరేంద్ర మోదీలా నాయకత్వ పాత్రను బాధ్యతలను నిర్వహించారు. జి 20 దండాన్ని బ్రెజిల్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి బాలయ్య మాట్లాడుతూ... ఆయా పాత్రల విశిష్టత, ఆయా దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు, ఆర్థిక శాఖా మంత్రులు, సెక్రటరీలు వారి దేశ లక్షణాలు, భౌగోళిక స్వరూపం, సంస్కృతి, సాంప్రదాయాలను ఈ విధంగా విద్యార్థులు ప్రతిబింబించేలా పాత్రలను అనుకరించడం విద్యలో ఒక భాగమని కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ ఇలాంటి పాత్రలను విద్యార్థులు అనుకరించడం వల్ల రాబోయే రోజుల్లో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. దేశాలు, ఖండాల పట్ల అవగాహన, ఆయా దేశాల సంస్కృతి సాంప్రదాయాలు ఆహారపు అలవాట్లు, వస్త్రధారణ, సహజ వనరులు, ఉత్పత్తి, ఉపాధి మొదలగు విషయాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, శాంతి, రమేష్, రజియా, మురళి, శ్రీనివాసులు, వరలక్ష్మి, మల్లి కార్జున, రమేష్ రెడ్డి, బిందు,సుమతి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్య, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కాలుష్య, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని న్యాయవాది అరుణ్ తెలిపారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి సూచనల మేరకు రాష్ట్ర, జిల్లా మండల న్యాయ సేవ అధికార ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ సహకారంతో బుధవారం శ్రీకాళహస్తి పట్నంలోని కొత్తపేటలో పెట్రోల్ బంక్ ఆవరణలో వాహనదారులకు కాలుష్య, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది అరుణ్ మాట్లాడుతూ మానవుడు సాధించిన పారిశ్రామిక ప్రగతి వల్ల అనేక పదార్థాలు, వాయువులు వాతావరణం లోకి విడవబడతాయని, దీని ఫలితంగా అన్ని జీవరాసులు, వాతావరణము కలుషితమవుతుందని తెలిపారు. మానవడితో సహా మిగిలిన జీవులు, నిర్జీవులుగా చెడు ప్రభావానికి గురవటానికి వాతావరణ కాలుష్యం లేదా పర్యావరణ కాలుష్యం అని అంటారని చెప్పారు. వీటిని నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది అరుణ్, పారా లీగల్ వాలంటరీ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చియ్యవరంలో 'నా మట్టి- నాదేశం'

విశాలాంధ్ర-తొట్టంబేడు: అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నేతలు బుధవారం తొట్టంబేడు మండలం చియ్యవరంలో 'నా మట్టి- నా దేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ...నా మట్టి - నా దేశం' కార్యక్రమం మన ఐక్యత - సమగ్రతలను మరింతగా బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు వేదం కృష్ణయ్య, మండల ఇంచార్జ్ కొండేటి గోపాల్, ప్రధాన కార్యదర్శి కందాటి మునిరాజా, రాజనాల, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట వెంకటేష్, ఓబీసీమోర్చా నేత సి. బాలాజీ, కోశాధికారి సంజీవయ్య, వై.గురప్ప, కె. వెంకయ్య, పి. తుకారాం, సి. సుబ్రమణ్యం, ఈదూరు సురేష్, మండల యువమోర్చా అధ్యక్షులు కేతినేని బాలాజీ నాయుడు, మండల ఓబీసీమోర్చా అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్,దళితమోర్చా నేత ఎం. వాసు, కె. వెంకటరమణ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇనప మంచాలు పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోట మండలం, వెంకన్నపాలెం గ్రామంలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో రోగుల సదుపాయం కొరకు కోటటౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు జమ్మి ప్రసాద్,కార్యదర్శి షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇనుపమంచాలను బుధవారం అందించారు.డిస్ట్రిక్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యాం సుందర్ దాతృత్వంతో ఈ ఇనుప మంచంలను డిస్ట్రిక్ గవర్నర్,రొటేరియన్ మానిక్ ఎస్ పవార్,శిల్పా పవార్ దంపతులు చేతులు మీదుగా గ్రామ సర్పంచ్ కోకొల్లు మధుయాదవ్,హెల్త్ క్లినిక్ సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ముఖ్య అతిథులను సర్పంచ్ మధుయాదవ్,హెల్త్ క్లినిక్ సిబ్బంది శాలువాలతో సత్కరించి,కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ క్రమంలో వారు మీడియాతో మాట్లాడుతూ కోట టౌన్ రోటరీ క్లబ్ ద్వారా ఇప్పటికే ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో కోట టౌన్ రోటరీ క్లబ్ ద్వారా మరెన్నో సేవాకార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పెల్లేటి గోపాల్ రెడ్డి, పసుపులేటి కిషోర్, ముని గిరీష్, కోట బిట్ - 2 ఎంపిటిసి సభ్యులు షేక్.మోబీన్ భాష, దోసకాయల కృష్ణమూర్తి, రవివర్మ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని నగరంగా తిరుపతి : డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్రంలోనే సమస్యలు లేని ఏకైక నగరంగా తిరుపతిని అభివృద్ధి చేయాలన్నదే తన జీవిత లక్ష్యమని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పునరుద్ఘాటన చేశారు. 21వ వార్డు అరుంధతి వాడలోని ఎమ్మార్ పల్లిలో బుధవారం నిర్వహించిన శ్రీ లక్ష్మి సహస్ర, శ్రీ కార్తికేయ మహిళా సమాఖ్య సర్వ సభ్య సమావేశంలో డెప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ వార్డులో ఎక్కువ అభివృద్ధి చేశాం అని, కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ వార్డ్ నుంచి గత ఎన్నికల్లో 1200 మెజార్టీ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. గతంలో చెప్పుకోదగ్గ రోడ్లు ఉండేవి కావని... ఇప్పుడు గంగమ్మ రోడ్, ఇంకా 12 రోడ్లని వెడల్పు చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తున్నాం అన్నారు. వార్డులో 6 బోర్లు, సీసీ రోడ్లకి రూ.4.5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. అభివృద్ధి చెందడానికి ఇంత కన్నా ఏం కావాలని ప్రశ్నించారు. చేసిన అభివృద్ధిని చూపించి మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నామన్నారు. మీ అందరి ఆశీస్సులు ఉంటే కచ్చితంగా నెంబర్ వన్ సిటీగా తిరుపతిని నిలిపి తీరుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఈశ్వరమ్మ, మోహన్ కృష్ణ యాదవ్, పడమటి కుమార్, అనిల్ వీర, మనోహర్, మాకం చంద్రారెడ్డి, జీవ న్, నాగరాజు, ఏసు, మాతమ్మ, కృష్ణవేణి, ఆర్పీలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించండి :కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరం తిరుపతి నగరంలోని పోలింగ్ స్టేషన్లు అన్నీ సక్రమంగా వున్నాయా లేవా అని పరిశీలించిన నివేదిక తయారు చేయాలని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు. తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అదనపు అధికారులతో, మునిసిపల్ రెవెన్యూ అధికారులు, ఆర్.ఐలతో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తిరుపతి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో 265 పోలీంగ్ బూత్ లు 109 ప్రదేశాల్లో వున్న విషయాన్ని ప్రస్థావిస్తూ ప్రతి ఒక్క పోలీంగ్ బూత్‌ను టీమ్‌గా ఏర్పరిచిన అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించి వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని, తానే స్వయంగా ప్రతి ఒక్క పోలీంగ్ బూతును గురువారం నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయా పోలీంగ్ బూతులు ప్రభుత్వ భవనాల్లో వున్నాయా, ఏవైనా ప్రైవేట్ భవనాల్లో వున్నాయా అనే వివరాలు తీసుకోవాలన్నారు. ఓటర్ల సంఖ్య 1400 దాటిన పోలీంగ్ బూత్ లను గుర్తించి, దగ్గర్లోని వేరే పోలీంగ్ బూత్ కి మార్చేందుకు నివేదిక తయారు చేయాలన్నారు. తిరుపతి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పోలీంగ్ బూతును మరోసారి పరిశీలించి పూర్తి స్థాయిలో నివేదిక సమర్పించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఈ సమావేశంలో తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అదనపు అధికారులు డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, మునిసిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిటీ జీవన్, ఆర్.ఐలు పాల్గొన్నారు.

స్విమ్స్ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో ఫిజియాలజీ విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని పూజిత కూనాటికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థిని పూజిత కూనాటి ఫిజియాలజీ విభాగం నందు ది ఎఫెక్ట్ ఆఫ్ హార్ట్ ఫుల్నెస్ మెడిటేషన్ ఆన్ వైటల్ పారామీటర్స్ అండ్ బయోమార్కర్స్ ఆఫ్ స్ట్రెస్ ఇన్ హెల్తీ ఫీమేల్ మెడికల్ స్టూడెంట్స్ అనే అంశంపై పరిశోధనను నిర్వహించారు.స్విమ్స్ ఫిజియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్, డా.శరన్ బి సింగ్ యం. పర్యవేక్షణలో పూజిత కూనాటి సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.వనజాక్షమ్మ అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థిని పూజిత కూనాటి కి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్. వి కుమార్, స్విమ్స్ డీన్ డా. అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఉషా కళావత్ మరియు వివిధ విభాగాధిపతులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియచేసారు.

ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని పెద్దకన్నలి సర్పంచ్ రమ అన్నారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారం అందజేస్తున్నా రన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రతి ఒక్కరికీ మంచి ఆహారంతో పాటు వైద్య సేవలు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. అంగన్వాడి టీచర్ మునిలక్ష్మి చిరు ధాన్యాల వలన కలిగే లాభాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్స్ పద్మ, రాధమ్మ, విజయ అలాగే ఏఎన్ఎం సంధ్య, ఆశా వర్కర్ మంజుల, శక్తి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెంలో నూతనంగా మంజూరైన పింఛన్లను 19 మంది లబ్ధిదారులకు బుధవారం నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలియజేశారు.గత అనేక సంవత్సరాలుగా అర్హత ఉండి పింఛన్లు అందని 19 మందికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో పింఛన్ల మంజూరు చేయించి,నేడు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, గోవా మాధవయ్య, కార్యదర్శి గోవిందయ్య తదితరులు ఉన్నారు.

అర్హులకు కొత్త పింఛన్లు:ఎంపిడివో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : అర్హులైన పేదలకు నూతనంగా పింఛన్లు ఈ నెల ఒకటో తేదీన మంజూరు చేశారని ఎంపీడీవోడి నరసింహారావు అన్నారు. మండలంలోని 28 పంచాయతీలలో బుధవారం అర్హులైన వారికి నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, డి.నరసింహారావు మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారికి మొదటి విడత కింద 91 మందికి, రెండో పర్యాయం 147 మందికి నూతన పింఛన్లు పంపిణీ చేశామన్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో పరిధిలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో 30 మంది కొత్తవారికి పింఛను అందజేశారు. ఈ కార్యక్ర మంలో బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ, ఉప సర్పంచ్ కెఎం రాజా, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, సచివాల యం కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జెసిఎస్ కన్వీనర్ అందిన భాస్కర్ రెడ్డి,సురుటు పల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

భోజన ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :వరదయ్యపాలెం మండలం పాండూరు పంచాయతీ పరిధిలోని వెంగారెడ్డి కండ్రిగ గ్రామం ప్రాథమిక పాఠశాల నందు కె. మల్లీ, (చంద్ర) . స్వర్ణ గారి పెళ్లి రోజు సందర్భంగా 50 మంది పిల్లలకు ప్లేట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివ మరియు ఉపాధ్యాయులు ఆనంద్ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నాగార్జున పాల్గొని విద్యార్థులు తరుపున ధన్యవాదములు తెలపారు. గ్రామంలో ఉన్న యువత ఈ విధంగా సేవాభివృద్ధి కార్యక్రమాలు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఎస్ఐ వెంకట నరసింహ బాధ్యతలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వెంకట నరసింహ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ఎస్సై మంజునాథరెడ్డి పదోన్నతి పై బదిలీపై వెళ్లారు. తిరుపతి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకట నరసింహ సాధారణ బదిలీల్లో భాగంగా స్థానిక ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు..

నేడు అమావాస్య ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో గురువారం అమావాస్య ఉత్సవం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమావాస్యను పురస్కరించుకుని రాత్రి 7గంటలకు జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.